www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 16 నవంబర్ 2023
5
అన్నమయ్య



పశు ఆరోగ్య కార్డులను ఆవిష్కరించిన 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హెల్త్ కార్డులను ఆవిష్కరిస్తున్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి

పశువులకు సంబంధించిన పశు ఆరోగ్య కార్డులను బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ఆకేపాడులోని తన ఎస్టేట్‌లో ఆవిష్కరించారు. ఈ హెల్త్ కార్డులను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ వై.విజయభాస్కర్‌రావు, డాక్టర్ కె.ప్రతాప్, డాక్టర్ ఎన్.శరత్ కుమార్‌రెడ్డి, జెవిఒ వరదయ్య, వైసిపి నాయకులు గీతాల నరసింహారెడ్డి, జహిద్ అలీ, ప్రముఖ చిత్రకారులు నాయిని గిరిధర్, చికెన్ శ్రీను, సుబ్బరాజు, హరిబాబు పాల్గొన్నారు.

రాయచోటిని మోడల్ సిటీగా మారుస్తాం : కలెక్టర్

మున్సిపల్ సభాభనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, చైర్మన్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తామని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ మున్సిపల్ సభాభవనాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిష మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. త్వరలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గతంలో రాయచోటిలో నీటి సమస్య అధికంగా ఉండేదని ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా పట్టణానికి నీటి సరఫరా చేస్తూ నీటి ఎద్దడి నివారించడం జరిగిందన్నారు. త్వరలో మున్సిపాలిటీకి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఎక్కడా లేని విధంగా రింగ్ రోడ్డు ఏర్పాటు, క్రికెట్ స్టేడియం, శిల్పారామం, పార్కులు, వీధులలో రోడ్లు ఏర్పాటు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ రాయచోటిలో నివాస ముండాలి, అక్కడ ఒక ఇల్లు కట్టుకోవాలని అందరూ ఈ ప్రాంతం వైపు తొంగి చూసే విధంగా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రూ.2.40 కోట్లతో భారీ మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మీటింగ్ హాల్‌లో పెద్ద పెద్ద సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ భవనాలు వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అన్నమయ్య నూతన జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లా యంత్రాంగం రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేశామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సహకరించి పట్టణాన్ని మున్సిపల్ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి తీసుకురావాలన్నారు. నాలుగు సంవత్సరాలుగా మున్సి పాలిటీలో ఎటువంటి చిన్న సమస్య తలెత్తకుండా సమావేశాలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా రాయచోటి మున్సిపల్ సభా భవనం విశాలంగా అన్ని హంగులతో నిర్మించుకోవడంలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. ఐదు సంవత్సరాల నుంచి ఇక్కడ పెద్దసభాభవనం ఏర్పాటు చేయాలని ఎదురు చూసిన కళ నేటితో సాకారమయిందన్నారు. కలెక్టర్ ఆధ్వ ర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని గతంలో కరెంట్ బిల్లులు కట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాయ చోటి మున్సిపాలిటీ నేడు ఏపీఎస్పీడీసీఎల్ వారికే అడ్వాన్స్ డబ్బులు చెల్లించడం మున్సి పాలిటీ అభివృద్ధికి నిదర్శమన్నారు. ఇలా అన్ని రంగాలలో పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నారాయణరెడ్డి జగనన్న హౌసింగ్ లేఔట్‌కు వెలిగల్లు ప్రాజెక్టు నీరు తెప్పించి ఆప్రాంతంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో రోడ్లు, పార్కులు, క్రికెట్ స్టేడియం, శిల్పారామం వంటి అభివ ృద్ధి పనులన్నీ శరవేగంగా పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుల, మత, ప్రాంత, భేదాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాయచోటి ప్రాంత అభివ ృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఈ ప్రాంతం మరింత అభివ ృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పట్టణా భివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఎక్కడా లేని విధంగా రింగ్ రోడ్డు నిర్మించా మన్నారు. బస్టాండ్ నిర్మాణం, వంద పడకల ఆసుపత్రి, రైతు బజార్, పార్కులు, వెలిగల్లు ప్రాజెక్టు నుంచి పట్టణానికి నీరు తెప్పించడంలో కలెక్టర్, ఎమ్మెల్యే కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుల్ రెహ్మాన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డి, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, మార్కెట్ కమిటీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గడప గడపలో క్రికెట్ ఫీవర్!

- సెమీస్ వీక్షణకు భారీ స్క్రీన్ ఏర్పాటు
- వరల్డ్‌కప్ ఫైనల్ బెర్త్‌పై ఆశలు
- టివిలకు అతుక్కుపోయిన యువత

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/కడప

కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో బిగ్ స్క్రీన్‌లో క్రికెట్ వీక్షిస్తున్న ప్రజలు

జిల్లాలోని గడప గడపనూ క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. 20 రోజులుగా ఇండియాలో ఐసిసి ఆధ్వర్యంలో క్రికెట్ ప్రపంచకప్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇండియా వరుసగా తొమ్మిది లీగ్ మ్యాచ్‌ల్లో అప్రతిహత విజయాలతో దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. లీగ్ దశను దాటిని అనంతరం సెమీ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టు వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించాల్సి ఉంది. ముంబయ్‌లోని వాంఖడే స్టేడియంలో బుధవారం ఇండియా-న్యూజిల్యాండ్ జట్ల మధ్య సెమీఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించారు. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఇండియాకు గట్టి ప్రత్యర్థిగా పేరు గడించిన న్యూజిల్యాండ్ సెమీ ఫైనల్‌లో ఢీకొనడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. యువతలో క్రికెట్ పట్ల ఎనలేని ఆసక్తి కలిగిన ఉన్న నేపథ్యంలో క్రికెట్ అభిమానుల అభిరుచికి అనుగుణంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ స్క్రీన్లు, నగరంలోని పలు కూడళ్లలో పోస్టర్లను ఏర్పాటు చేసి లైవ్‌మ్యాచ్‌ను తిలకించే ఏర్పాట్లు చేసింది.

ఆర్ట్స్ కళాశాల మైదానంలో సందడే సందడి

ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో భాగంగా ఇండియా న్యూజిల్యాండ్‌ను ఢీకొంది. తొలుత ఇండియా బ్యాటింగ్ చేయడంతో ఇళ్లు, కార్యాలయాలు, ఆర్ట్స్ కళాశాల మైదానాలు అనే తేడా లేకుండా జిల్లా యువత టివిసెట్లకు అతుక్కుపోయింది. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఇండియన్ బ్యాట్స్‌మెన్స్ కొట్టే ఫోర్లు, సిక్స్‌లకు ఈలలు, కేకలతో ఆర్ట్స్ కళాశాల మైదానం ప్రతిధ్వనించడం విశేషం. ఇదే తర హాలో జిల్లాలోని గడప గడపలోని టెలివిజన్ సెట్ల దగ్గర జిల్లా యువత సందడి సందడిగా కనిపించింది.

బెట్టింగ్‌రాయుళ్లు అలర్ట్? : క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు అలర్ట్ అయ్యారా అనిపిస్తోంది. మంగళవారం రాత్రి పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బి.టెక్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ పంపించిన నేపథ్యం కారణమని తెలుస్తోంది. రాజకీయ పరమైన చర్యలు తీసుకున్నప్పటికీ ఆధునిక యాప్‌లు అందుబాటులో ఉన్న నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు తన కార్యకలాపాలను సాగించకుండా ఉంటారనుకోవడం అత్యాశే అవుతుందనడంలో సందేహం లేదు.

జిల్లాలో పకడ్బందీగా కులగణన : గిరీష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో కులగణన కార్యక్రమం పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ కుల సంఘాల పెద్దలు, ఎన్జీవోలతో కుల గణనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబరు 10వ తేదీ వరకు కులగణన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని కులాల ప్రజలందరూ పూర్తిగా సహకరించాలన్నారు. కులగణనపై టామ్ టామ్ వేయించడం, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కులగణన చేపట్టడం జరుగుతుందని ప్రజలందరూ వీరికి సహకరించాలన్నారు. ఇంటింటికి వెళ్లి సేకరించిన కులగణన సమాచారాన్ని ప్రత్యేక మొబైల్ యాప్‌లో పొందపరచడం జరుగుతుందన్నారు. వాలంటీర్లకు మరియు సచివాలయ సిబ్బందికి ఈ కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చి కులగణన కార్యక్రమం డిసెంబర్ 10వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పక్కాగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చినప్పుడు ఆ ఇంటి యజమాని తప్పకుండా వేలిముద్ర వేయాల్సి ఉంటుందని ఇంటి యజమాని అందుబాటులో లేనప్పుడు ఇంటి కుటుంబ సభ్యులు వేలిముద్ర వేయవచ్చునున్నారు. వేలిముద్రలు వేయించుకునేందుకు ఆ ప్రాంతంలో నెట్వర్క్ లేకపోతే నెట్వర్క్ ఉన్న ప్రాంతానికి వెళ్లి ఇంటి యజమానితో వేలిముద్ర తీసుకోవాలన్నారు. కులగనున్న చేపట్టడం ద్వారా జిల్లాలో ఏఏ కులాలకు చెందిన వారు ఎంతమంది ఉన్నారు. ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి చేరుతున్నాయి అనే వివరాలు పక్కాగా ఉంటాయన్నారు. ప్రభుత్వం పేదలకు ఏమి చేయాలి అనే విషయాలు సులభంగా గుర్తించేందుకు కులగణన ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

'రోబోటిక్'లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యూఐపాత్ అనే అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీతో కలిసి హ్యాక్ ఏ బాట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్‌లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేకమైన, ఉత్తేజకరమైన అవకాశమన్నారు. ఈ హ్యాకథాన్‌లో సుమారు 500 మంది వివిధ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఇందుకు గాను యూఐపాత్ కంపెనీ వారు అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాలను టాప్ 10లో ఛాంపియన్‌లలో ఒకరిగా గుర్తించిదని, ఇందుకు గాను కళాశాలకు జ్ఞాపికను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.టెక్ చివరి సంవత్సరము సైబర్ సెక్యూరిటీ చదువుతున్న మహమ్మద్ మతీన్ స్టూడెంట్ డెవలపర్ ఛాంపియన్‌గా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. ఈ హ్యాకథాన్ ఇంతటి ఘనత సాధించడానికీ దోహద పడిన సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ సెల్ యు.విజయ లక్ష్మి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ గంగ దేవి, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవికి అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

టిడిపి, జనసేన జెండా ఎగురవేస్తాం

- సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ఆర్

ప్రజాశక్తి రాయచోటి

రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకే టిడిపి జనసేన కలిశాయని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టిడిపి జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి నిర్మూలించేందుకే టిడిపి జనసేన కలిశాయని రాబోయే 2024 ఎన్నికలలో టిడిపి జనసేన పార్టీల జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళ్తుంటే ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు కల్పించడమే కాకుండా ఆయన అడ్డుకున్నారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై కేసులు పెడుతూ వేధించడమే కాకుండా టిడిపి కార్యాలయంపై దాడి చేసినారునీ రాష్ట్రాన్ని అరాచక వైసిపి నుండి రక్షించేందుకే తెలుగుదేశం జనసేన రెండు పార్టీలు కలసి ప్రజాపక్షాన పోరాటం చేస్తూ గ్రామస్థాయి నుండి రెండు పార్టీలు కలిసి సమన్వయంతో పనిచేయటమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణతో అన్నదమ్ముల వలె కలిసి పోరాడుతామని తెలియజేశారు. అవగాహనతో ఆత్మీయంగా ముందుకు సాగుతూ అధినాయకుల లక్ష్యసాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని టిడిపి జనసేన కలిసి అడుగులు వేస్తే మనల్ని ఆపే శక్తి ఎవరికీ లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల కాధర్ భాష , జనసేన రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటరీ ఇన్‌ఛార్జి ముఖరం చాన్, జనసేన పార్టీ రాయచోటి ఇన్‌ఛార్జ్ షేక్ హసన్ భాష, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం నాయకుడు రామా శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సాయి, చిన్న రెడ్డయ్య, పార్థసారధి రెడ్డి, రాయచోటి జనసేన టిడిపి సమన్వయకర్త మహమ్మద్ అలీ, జనసేన పార్టీ మహిళా నాయకులు కె.పల్లవి, జనసేన నాయకులు, చెన్నూర్ జయరాం, బాబ్జి, అజయ్, వర్మ ,ప్రదీప్, సబీర్, రియాజ్, మల్లికార్జున ఇమామ్ హుస్సేన్ పరమేష్ బుడ్డా శివాజీ నరసింహ బాలాజీ భరత్ దినేష్ ఇమామ్ హుస్సేన్, నియోజకవర్గం నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌కుమార్‌రెడ్డి

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఇఒ

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ బ్యాండ్ కాంపిటీషన్ క్రీడా పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యాయామ అధికారి భానుమూర్తి రాజు, డిఇఒ పురుషోత్తం పాల్గొన్నారు. ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ స్కూల్ బ్యాండ్ క్రీడా పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని ఉత్సాహభరితంగా జరిగిన ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీలలో ప్రథమ స్థానంలో బాలుర విభాగంలో మాంటిరేయిస్ స్కూల్ కర్నూలు, రెండవ స్థానంలో కెవిఎస్ వాల్తేరు, మూడవ స్థానంలో కెవిఎస్ తిరుపతి, బాలికల విభాగంలో బ్రాస్ బ్యాండ్ ప్రథమ స్థానంలో పెంచల్ రెడ్డి స్కూల్, రెండవ స్థానంలో కెవిఎస్ మార్కాపురం నిలవడం జరిగిందని తెలియజేశారు. క్రీడల అనంతరం విజేతగా నిలిచిన పాఠశాలలోని క్రీడాకారులకు సర్టిఫికెట్, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు, ఎంఇఒ-2 నాగ తిరుమలరావు, సభా సంస్థల కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రకుమార్, బాల శేఖర్, నీలకంఠరావు, ఉపాధ్యాయులు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

నాణ్యమైన సేవలందించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలును పొందాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు కొత్తపేట క్రాస్ వద్ద యజమాని మనోజ్ కుమార్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన యంజి మంది, యంజి ఆహార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సమరయోధుల త్యాగం మరువలేనిది

ప్రజాశక్తి-రాయచోటి

గిరిజనల కొరకు పాటుబడి బ్రిటిష్ వారిపై పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగం మరువలేనిదని జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి అబ్సలాం పేర్కొన్నారు.బుధవారం రాయచోటి పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతీయ దివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు 2023) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి అబ్సలాం మాట్లాడుతూ గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ దివస్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. గిరిజనుల కొరకు పాటుబడి స్వాతంత్ర సమర యోధులు త్యాగాలు మారువలేమన్నారు. బిర్సా ముండా 22 సంవత్సరాల వయస్సులో బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఎంతో మంది స్వతంత్ర సమరయోధులు బ్రిటిష్ వారి పై పోరాటం చేయడంతో ఈ రోజు మనందరం సుఖంగా ఉన్నంటే అది వారి త్యాగఫలితమన్నారు. షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.విశ్వనాద్ నాయక్, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిజామాబాద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, లాంబడి హక్కులు జాతీయ నాయకులు శంకర్ నాయక్, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు నక్క నారాయణ, రమణ, బంజారా నాయకులు అమరేంద్ర నాయక్, బిల్లు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత కార్యాలయ సూపర్ డెంట్ సురేష్, గిరిజన గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు చలపతి, లతా, గిరిజన నాయకులు, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేస్తున్న రైల్వే అధికారులు

రైల్వేస్టేషన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రైల్వేస్టేషన్ అభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నామని గుంతకల్లు రైల్వే బోర్డు సభ్యులు, భరత్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాజంపేటలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేసి 157 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రైల్వే అధికారులు బుధవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమ యంలో రాజంపేట రైల్వేస్టేషన్ పరిధిలో ఆపివేసిన హరిప్రియ, చెన్నై సెంట్రల్ మెయిల్, సూపర్ ఫాస్ట్ రైళ్ల తిరిగి పునరుద్ధరించాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి పలుమార్లు కేంద్ర ప్రభుత్వం, రైల్వే అధికారుల దృష్టికి తీసుకుపోయారన్నారు. వారి అభ్యర్థన మేరకు విద్యార్థులు, ప్రజలు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వారి కోసం అతి త్వరలోనే మరలా రైళ్ల నిలుపుదల పునరుద్ధరించారని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో వికలాంగులు, వృద్ధులకు సౌకర్యవంతంగా ఉండేలా ఎక్సకవేటర్లు కూడా ఏర్పాటు చేసి అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. అంతకుమునుపు కేకు కోసి తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రైల్వే ఎఆర్ఎం ఎ.జనార్దన్, ఎడిఇ ఎన్.అహ్మదుల్లా, ఎల్ఒడబ్ల్యూ రమణారావు, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ త్రివేణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జయేంద్ర కుమార్, ఎస్ఎంఆర్ సిన్హా పాల్గొన్నారు.

ఐదుగురికి కలాం జీవన సాఫల్య పురస్కారాలు

ప్రజాశక్తి-పీలేరు

2023 సంవత్సరానికి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాలను వివిధ రంగాలకు చెందిన ఐదుగురు పీలేరు వాసులు అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ లో జరిగిన ఈ పురస్కారాల ప్రధానోత్సవంలో పీలేరు కు చెందిన ప్రముఖ బహుభాషా అంతర్జాతీయ కళాకారుడు, పాత్రికేయుడు షేక్ ఖాదర్ బాష, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ మొదటి మహిళా కార్యదర్శి గండికోట ప్రమీల, కూచిపూడి నృత్య కళాకారిణి పాలగిరి హరిత, ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయ ప్రోత్సాహక ఆదర్శ రైతు ఎస్.బోదేషా వలి, అమాక్స్ సంస్థ సిఇఒ డాక్టర్ జి.దశరథ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ సరోజనమ్మ, లీగల్ అడ్వైజర్ శ్రీరామ్ కుమార్, కార్యక్రమ అధ్యక్షులుగా ఆచార్య గార్లపాటి దామోదరం నాయుడు, ముఖ్య అతిథులుగా కందుల నరహరి, ఆత్మీయ అతిథులుగా డాక్టర్ జి.దశరథ రెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రమేష్ నాథ్, డాక్టర్ రాఘవరెడ్డి, రాస్ నాగరాజు, ఎన్.సత్యనారాయణరాజు, గొల్లపూడి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పీలేరు వాసిని సన్మానిస్తున్న నిర్వాహకులు

వేగవంతంగా క్రికెట్ స్టేడియం పనులు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

క్రికెట్ స్టేడియం పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

జిల్లా కేంద్రంలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియంను సుందరంగా తీర్చిదిద్దాలని, పనులను నాణ్యతగా పూర్తిచేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని దిగువ అబ్బవరం గ్రామ పంచాయతీ నక్కలవాండ్లపల్లి వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. స్టేడియం ల్యాండ్ స్కేపింగ్, స్టేడియం సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు, స్టేడియం ప్రధాన పెవిలియన్ భవన నిర్మాణ ప్రగతి, స్టేడియం నుండి ప్రధాన రోడ్డు నిర్మాణం తదితర అంశాలపై ఆ ప్రాతం మొత్తం విస్తృతంగా కలియ తిరిగి పరిశీలించారు. ఇందుకు సంబంధించి రెవిన్యూ, ఆర్అండ్బి, మున్సిపల్ అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీ ఏర్పాటు పై చర్చించారు. అలాగే వాకింగ్ ట్రాక్, డ్రైన్, గుంతలు ఫిల్ చేసే అంశాలపై తగు సూచనలు జారీ చేశారు. వచ్చేనెల ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉన్నందున స్టేడియం నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్టేడియం తో పాటు 2 టెన్నిస్ కోర్టులు, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్ కోర్టు, రన్నింగ్, వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. క్రికెట్ స్టేడియం చుట్టూ సరిహద్దు నుంచి 20 అడుగుల రోడ్డు, కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా పైపులు పెట్టి నీరు వెళ్లే లాగున పని పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ మొత్తం గడ్డి పచ్చదనంతో నిండాలన్నారు. నిర్మాణంలో ఉన్న పెవిలియన్ పనులను కూడా కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.

పొలాలకు దారి ఏర్పాటు: క్రికెట్ స్టేడియం రావడంతో ఆ ప్రాంతంలో తమ పొలాలకు వెళ్లే దారి మూసుకు పోయిందని, స్టేడియం నిర్మిస్తున్న స్థలం సమీపంలో ఉన్న సమాధులకు రక్షణ ఏర్పాటు చేయాలని అక్కడి గ్రామస్తులు కలెక్టర్‌ను విన్నవించగా వారి సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ క్రికెట్ స్టేడియం సరిహద్దు వెలుపల 20 అడుగుల మేర ప్రత్యేకంగా రహదారి ఏర్పాటు చేసి వారు పొలాలకు వెళ్లేందుకు వీలుగా రహదారి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అక్కడి సమాధులన్నీ అలాగే ఉంటాయని అయితే క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్న ప్రభుత్వం స్థలం పరిధిలో ఉన్న కొన్ని సమాధులను తొలగించి తిరిగి వాటిని సమాధులు ఉన్న ప్రాంతంలో నిర్మించి ఇవ్వడం జరుగుతుందని గ్రామస్తులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టరేట్ వెనకవైపున కలెక్టర్ బంగ్లా కొరకు ఇటీవల భూమి పూజ చేసి మొదలు పెట్టిన బంగ్లా నిర్మాణ అభివృద్ధి పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు సంబంధించి వివిధ అంశాలలో అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ప్రధాన రహదారి నుండి కలెక్టర్ బంగ్లా నిర్మాణ ప్రాంతం వరకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దారు హేమంతకుమార్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్‌టిడి హరి

చలో మదనపల్లిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలికిరి

హలో మాల చలో మదనపల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌టిడి హరి పిలుపునిచ్చారు. బుధవారం కలికిరి మండలం మరికుంటపల్లిలో ఈ నెల 19న మదనపల్లిలో జరగబోవు మాలమహానాడు 25 సంవత్సరాల విజయోత్సవ సభ కార్యక్రమం మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోస్టర్లు ఆవిష్కరించారు. కాబట్టి మదనపల్లి సిఎస్ఐజెఎస్ఎం పంక్షన్ హాల్ దగ్గర జరిగే కార్యక్రమానికి కలికిరి మండలం నుంచి అధిక సంఖ్యలో మాల సోదరులు వచ్చి హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు విద్యార్థి విభాగ అధ్యక్షుడు మలతోటి నరేష్, సహదేవ, శ్రీనివాసులు, సహదేవ, గిరిబాబు, బాబు, నారాయణ, వెంకటరమణ, గురునాథ, దినేష్ పాల్గొన్నారు.

నాడు-నేడు నిధులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గాలివీడు

మొదటి విడత నాడు-నేడు నిధులను ఉపయోగించుకోనివారు రెండో విడతలోనైనా ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ పిల్లి నాగరాజు పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాబోధన, మధ్యాహ్నభోజన పథకం అమలు, నాడు-నేడు పనుల పురోగతిపై చర్చించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

ప్రజాశక్తి-కలికిరి

మాట్లాడుతున్న సోమశేఖర్‌బాబు

యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సేద్య విభాగ శాస్త్రవేత్త సోమ శేఖర్‌బాబు తెలిపారు. జన్‌జీవన్ గౌరవ్ దివస్ సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కృషివిజ్ఞాన్ కేంద్రంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు చూపించారు. రబీ వేరు శనగలో మేలైన యాజమాన్య పద్ధతుల పై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి. ఎం కిసాన్ 15 వ విడతలో 8 కోట్ల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి రైతుల ఖాతాలలో జమ చేశారని తెలుపుతూ ప్రధానమంత్రి ప్రసంగం గురించి తెలుగులో రైతులకు వివరించారు. కార్యక్రమంలో డా.శ్రీనివాసులు, ఉద్యాన శాస్త్రవేత్త రత్నశేఖర్ రెడ్డి, మండల అగ్రికల్చరల్ బోర్డు చైర్మన్, ప్రభాకర్ రెడ్డి, ఆదర్శ రైతు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ గంగయ్య

బాల్య వివాహాలను అరికట్టాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలికిరి

బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపిడిఒ గంగయ్య, సిడిపిఒ భారతి తెలిపారు. బుధవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బాల్య వివాహాల చట్టంపై అవగా హన కార్యక్రమం ఎంపిడిఒ గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజ లోకవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలన్నారు. బాల్య వివా హాల చట్టంపై ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాలలోనూ అందరికీ అవగాహన కలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాటి వలన కలిగే నష్టాలు కూడా ప్రతి ఒక్కరికి వివరించి చెప్పాలని తెలిపారు. సమావేశానికి హాజరైన అధికారులచే బాల్య వివాహాల చట్టంపై అవగాహన కోసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తపశీల్దార్ భాగ్యలత, ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుంధతి, రెడ్డి సర్తాజ్, ఇఒఆర్‌డి పరుశురాం పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందిస్తున్న ప్రొఫెసర్ శివరామిరెడ్డి

నిరంతర సాధనతో ఏదైనా సాధించవచ్చు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక విజ్ఞానం పట్ల నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమేనని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శివరామిరెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్‌ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీచైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. నాసాలో పాల్గొన్న వంద మంది విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాసా పోటీలో పాల్గొనే విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచి పాఠశాలకు జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, అందుకు తగ్గట్టు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థులను తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, సిబ్యాచ్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, నాసా ఇన్‌ఛార్జి శ్వేత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రేషన్ షాపు మార్చాలంటూ మహిళల వినతి

ఎర్రగుంట్ల : 17వ కౌన్సిల్ వార్డు లబ్ధిదారుల రేషన్ కార్డులను రేషన్ దుకాణం 8 నుండి 7వ రేషన్ దుకాణానికి మార్చాలంటూ స్థానిక కౌన్సిలర్ ఎరికలరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగేశ్వరరావుకు మహిళలు వినతిపత్రాన్ని అందించారు. కౌన్సిలర్ ఎరికల రెడ్డి మాట్లాడుతూ వార్డులోని దాదాపు 300 రేషన్ కార్డులు పక్కనున్న ఏడవ రేషన్ షాప్ కాదని, నడి ఊరిలోని ఎనిమిదవ రేషన్ షాపునకు బదిలీ చేశారని తెలిపారు. దీనివల్ల లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటి వద్దకే వచ్చి రేషన్ అందిం చవ లసిన వాహనం సరిగా రావడం లేదన్నారు. అనంతరం తహ శీల్దార్ నాగేశ్వ రరావు మాట్లాడుతూ అధికారులతో దర్యాప్తు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా స్థానిక రేషన్ దుకాణానికి మార్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పుస్తక పఠనంతో మేథోశక్తి

ప్రజాశక్తి-కలకడ

పుస్తక పఠనంతో మేథోశక్తి పెరుగుతుందని కలకడ గ్రంథాలయ శాఖ అధికారి అమరనాథ తెలిపారు. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తకపఠన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చి వారి చేత చదివించడం జరిగిందని తెలిపారు. విద్యార్థిదశలో పుస్తకాలు, దినపత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.పుస్తకాలను చదవడం అలవాటు చేసుకుంటే ప్రతి ఒక్కరిలో మేథోశక్తితో పాటు ఉల్లాసంగా ఉండేందుకు మరియు తెలివితేటలు పెంచుకునేందుకు దోహదపడేందుకు అవకాశాలున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె :** కురబ లకోట మండలంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రెండవరోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు.గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్‌నాయక్ మాట్లాడుతూ గ్రంథాలను ఉపయోగించుకొని పుస్త కం విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎ.పద్మావతమ్మ, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి :** ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని కలికిరి గ్రంథాలయ శాఖ అధికారి విజయ కుమార్ విద్యార్థిని విద్యార్థులను కోరారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ అధికారి విజయకుమార్ అధ్యక్షతన అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శ్రీని వాస డిగ్రీ కాలేజీ, విద్యార్థులు యువత మాదకద్రవ్యాల నివారణపై ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయాన మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను వివరించారు. విద్యా ర్థులు జీవితంలో ఒక గమ్యం ఏర్పరుచుకోవాలని, వారు గమ్యం చేరడానికి గ్రంథాలయాలు మంచి మార్గమని అన్నారు. **గాలివీడు:** పుస్తకాలను చదవడం ద్వారా పఠన సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని గాలివీడు గ్రంథాలయ శాఖ అధికారి రామచంద్రనాయక్ పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాల వారోత్సవాలలో భాగంగా బుధవారం గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. **బి.కొత్తకోట :** బి.కొత్తకోట శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనలో స్థానిక బాలికొన్నత పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎం.తులసినాయక్ మాట్లాడుతూ పిల్లలు కొరకు ప్రత్యేకంగా యాభై రూపాయలకే సభ్యత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు.. వారం రోజులు పాటు జరిగే ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **నందలూరు :** స్థానిక గ్రంథాలయాన్ని ఉపసంచాలకులు శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి అమీరుద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పుస్తక ప్రదర్శనను, డ్రాయింగ్ పోటీలను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి జవాబులు రాబట్టారు. కార్యక్రమంలో ఎంఇఒ అనంతకృష్ణ, ఉపాధ్యాయులు కృపానందం, వెంకటసుబ్బయ్య విద్యార్థులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** స్థానిక తంబళ్లపల్లి గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ ఉత్తర్వుల మేరకు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగరాజు, మండలాభివృద్ధి చైర్మన్ నారాయణరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమచారి, గ్రంథాలయ అధికారి జిలానిబాషా, విద్యార్థులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** వైఎస్ఆర్ క్రాంతి పథకం మహిళా సంఘ సభ్యులు శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శ్రీనిధి మేనేజర్ అమరావతి కోరారు. బుధవారం శ్రీశక్తి భవన్‌లో సంఘమిత్రలు విఒ లీడర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో మహిళా సభ్యులకు రూ.4.36 కోట్లు రుణాల పంపిణీకి లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.3.74 కోట్ల రూపాయలు పంపిణీ జరిగిందన్నారు. త్వరలో అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సంఘమిత్రలు సిసిలు, విఒ లీడర్లు సమిష్టి గా కృషి చేయాలన్నారు. మహిళా సభ్యులు తీసుకున్న రుణాలను సక్రమంగా సకాలంలో చెల్లించే విధంగా చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎపిఎం గంగాధర్, సిసిలు భవానిశంకర్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

మదనపల్లి : గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : 'మేడా'

జగనన్న కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మట్లి పంచాయతీలో సర్పంచ్ నాగార్జునచారి ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి ఎగురవేశారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్లి గ్రామ సచివాలయంలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.25.62 కోట్ల మేర లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' అని ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. మాటమీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికీ 98 శాతం నెరవేర్చారని చెప్పారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడమని ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా మరల జగన్‌ను ముఖ్యమంత్రిని చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, విఆర్ విద్యా సంస్థ అధినేత వి ఆర్ రెడ్డి, బిసిసెల్ నాగభూషణం, సర్పంచులు నాగార్జునఆచారి, నాగిరెడ్డి, నేతి ఆంజనేయులు, గోపీనాథ్‌రెడ్డి, రాజారెడ్డి, కిషోర్ రెడ్డి, సింగల్ ప్రెసిడెంట్ రామానుజన్‌రెడ్డి, రెడ్డి శేఖర్, జెసిఎస్ మండల కన్వీనర్ నరేష్‌స్వామి, రాజారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండెం :** జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ్‌రెడ్డి అన్నారు. దేవగుడిపల్లి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు అవసరం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజల వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో దేవనాథ్ రెడ్డి మాట్లాడుతూ కుల,మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన సిఎం జగన్‌ను 2024లో మరోసారి గెలిపించుకోవలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ దివ్య,పంచాయితీ సెక్రటరీ సుమిత్రమ్మ సర్పంచ్ అమృతమ్మ, ఎంపిటిసి తులసమ్మ, ఉపసర్పంచు శ్రీలత, మండల కన్వీనర్ చుక్క అంజనప్ప, మండల ఉపాధ్యక్షుడు ఎజాష్ అలీ ఖాన్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, డిటి తిమ్మారెడ్డి, టీచర్లు భాస్కర్‌రెడ్డి, రెడ్డెన్న, పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని పందిళ్ళపల్లెలో నిర్వహించిన వై ఎపి నీడ్స్ సిఎం జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సిఎం వైఎస్ జగన్ ప్రగతిపథంలో నిలపడాన్ని శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు వివరించారు. పందిళ్ళపల్లె గ్రామానికి చేసిన మంచిని గణాంకాలతో సహా కళ్లకు కట్టినట్లు వెల్లడించి సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు.చంద్రబాబు, పవన్‌లు ఉమ్మడి మేనిఫెస్టోతో వస్తున్నారని, వారికి తగినరీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎంపిపి సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని జిల్లా చేయడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో వెలిగల్లు కాలువల ద్వారా లక్కిరెడ్డిపల్లె మండలంలో 80 శాతం చెరువులకు సాగు నీరు నింపి రైతులకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమ రసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ ఎంపిటిసి రాజేంద్రనాథ్ రెడ్డి, సర్పంచులు బాబు, వెంకటనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-కలకడ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా తీసుకోవాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ మలంగ్‌షావలి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో శ్రమదానం నిర్వహించారు. స్థానిక మోడల్ పాఠశాల సమీపంలో ఉన్న బాలికల వసతి గృహాన్ని నిర్మించడానికి కేటాయించిన స్థలంలో ముళ్ల పొదలు, చెత్తాచెదారములు ఉండడం విద్యార్థులచే శ్రమదానం చేసి శుభ్రం చేయించినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతగా భావించాలని అందుకోసమే విద్యా ర్థుల చేత శ్రమదానం చేయించినట్లు తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుధ్య పనులు చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఇటి కరుణాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

పంచక్షేత్ర దర్శనం కోసం ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కార్తీకమాసం సందర్భంగా భక్తుల కోసం పంచక్షేత్రదర్శిని ప్రత్యేక బస్సును 4 సోమవారాలు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు పులివెందులలో సోమ వారం ఉదయం 5గంటలకు బయలుదేరి యాగంటి, నందవరం, మహనంది, రామేశ్వరం (ప్రొద్దుటూరు), కన్యతీర్థం చూసుకొని తిరిగి రాత్రి 8గంటలకు పులివెందుల చేరుతుందన్నారు. భక్తులు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. సర్వీస్ నంబర్ 50999గా పేర్కొన్నారు. పెద్దలకు రూ.550, పిల్లలకు రూ.300 ఛార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20, 27, డిసెంబర్ 4, 11 తేదీల్లో బస్సులను నడపనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 73829 34750, డీఎంఈ 73828 67696, ఎస్‌టిఐ 79898 99479, డిఎం 99592 25780 ఫోన్ నెంబర్లు సంప్రదిం చాలన్నారు.

మకర తోరణం వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక శ్రీమిట్ట మల్లేశ్వరస్వామి దేవాలంలో వెలసిన పార్వతీదేవికి బుధవారం నోసం వెంకట రామసుబ్బారెడ్డి వరలక్ష్మి దంపతులు మకర తోరణాన్ని సమర్పించారు. వీరికి ఆలయ పూజారులు రుద్రస్వామి, శివస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించినారు. కార్యక్రమంలో గుడి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుదీకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యుడు పొట్టిపాటి మాధవాచారి, ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

పంట మార్పిడిపై అవగాహన

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని త్రిపురవరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిఎ, ఆర్ నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ సర్వే ల్యాండ్ యూజ్ ప్లానింగ్ రీజినల్ సెంటర్ డాక్టర్ వి.రామమూర్తి పంట మార్పిడి గురించి రైతులకు ముఖాముఖి నిర్వహించి, అవగాహన కల్పించారు. పంట మార్పిడి కింద 100 ఎకరాల్లో వరి పంటకు బదులుగా ఇతర పంటలు వేసేలా మార్చే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో గ్రామంలో 150 ఎకరాల వరకు పంట మార్పిడి చేసుకునే రైతులకు విత్తనాలు, పురుగు మందులు అందజేస్తారని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఎఒ నాగార్జున మాట్లాడుతూ వరికి బదులుగా మినుము, నువ్వు, దోస తదితర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవికె ఎస్ఎంఎస్ డాక్టర్ సాయి మహేశ్వరి, సచివాలయ వ్యవసాయ సహాయ అధికారి విష్ణు పాల్గొన్నారు.

'మనోహరి'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలోని మనోహరీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ కేన్సర్‌కు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ హర్ష తెలిపారు. స్థానిక రెడ్డి కాలనీలోని ఆసుపత్రిలో ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 25 సంవత్సరాల వయసు గల యువతకు కిడ్నీ కేన్సర్‌కు పూర్తిగా లాప్రోస్కోపీ ద్వారా చికిత్స అందించడం జరిగిందన్నారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్స తిరుపతి మహానగరంలో ఇదే మొట్టమొదటిది అని వెల్లడించారు. ఎలాంటి కోతలు లేకుండా కేవలం లాప్రోస్కోపీ ద్వారా చికిత్స అందించడం ద్వారా రోగి కేవలం మూడు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారన్నారు. ప్రస్తుతం రోగి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారన్నారు. తమ ఆసుపత్రుల్లో లాప్రోస్కోపీ ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులకు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక పద్ధతుల వైద్యం అందిస్తున్నామన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న సహకార గృహనిర్మాణ సంఘ సభ్యులు

ఘనంగా గృహనిర్మాణ సంఘం వార్షికోత్సవం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలం సహకార గృహ నిర్మాణ సంఘం 70వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి ఉపాఉపాధ్యక్షుడు ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ నూతన గృహాల నిర్మాణాలు, గృహ నిర్మాణాల మరమ్మతులకు సహకార బ్యాంకు రుణాలు ఎంతో ఉపయో గకరమన్నారు. అతితక్కువ వడ్డీ రేటుతో ఇంటి నిర్మాణం కల నెరవేర్చుకోవచ్చని అన్నారు. ఈ గృహ నిర్మాణ సంస్థ బ్యాంకు బి.కొత్తకోటలో 1951వ సంవత్సరంలో ఏర్పాటు చేశారని,గృహ నిర్మాణ పన్నులు కట్టడంలో బి.కొత్తకోట ముందంజలో ఉందని తెలిపారు. ఇంటి మరమ్మతులకు రూ.6లక్షల వరకు రుణసాయం చేస్తారని,13 సంవత్సరాలు ఇంటి పన్నులు చెల్లించిన డాక్యుమెంట్ పత్రాలు ఉంటే చాలు తక్షణమే ఆరు లక్షలు ఇంటి మరమ్మతులకు మంజూరవుతాయన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేంద్ర రెడ్డి, మెంబర్స్ శ్రీకుర్తిశంకర్‌రెడ్డి, నాగరాజు, వలి, ఫయాజ్, రాఘవ, జెఎస్‌పి శ్రీనివాసులు, జివి.రామకృష్ణ, జి.చాంద్‌బాషా, సబ్జి, ఎం.వి.కృష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

శ్రీనివాసరాజును సన్మానిస్తున్న శరత్‌బాబు

శ్రీనివాసరాజు సేవలు అవసరం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులలో యల్లటూరు శ్రీనివాసరాజు సేవలు ప్రజలకు ఎంతో అవసరమని జిల్లా కాపు సంక్షేమ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్‌బాబు అభిప్రాయపడ్డారు. బుధవారం మన్నూరులో గల యల్లటూరు భవన్‌లో శ్రీనివాసరాజును మర్యాదపూర్వకంగా కలిసి దృశ్శలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శరత్‌బాబు మాట్లాడుతూ కాపు సంక్షేమసేన రాష్ట్ర అధ్యక్షులు హరిరామజోగయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం శ్రీనివాసరాజుకు అన్నివిధాలా సహకరిస్తామని తెలిపారు. శ్రీనివాసరాజుకు రాజకీయంగా తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ జనసేన గెలుపు కోసం సైనికుడిలా పని చేసి నియోజకవర్గంలో జెండా ఎగురవేస్తామని అన్నారు. టిడిపి, జనసేన నేతృత్వంలో వచ్చే ఎన్నికల్లో విజయసాధించడం తథ్యమన్నారు. ఇప్పటికే వైసిపి పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆకుల చలపతి పాల్గొన్నారు.

అనారోగ్యంతో సంఘమిత్ర మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

అనారోగ్యంతో వైఎస్ఆర్ ప్రాంతంలో పనిమడుగు కన్యమడుగు సంఘమిత్రగా పనిచేస్తున్న ఎద్దుల వారిపల్లికు చెందిన వసంతరెడ్డి(45) సంవత్సరాలు అనారోగ్యంతో మంగళవారం అర్ధరాత్రి స్వగృహంలో మృతి చెందాడు. మృతి విషయం తెలియగానే ఎపిఎం గంగాధర్, మురళి, సిసిలు, సంఘమిత్రలు మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

గాయపడిన సుదర్శన్‌రెడ్డి

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ యు వకుడు తీవ్రంగా గాయ పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వేపూరికోట చెందిన సుదర్శన్‌రెడ్డి అనే యువకుడు తన ద్విచక్ర వాహనంలో బుధవారం బెంగళూరుకు వెళుతుండగా బి.కొత్తకోట మండలం, శంకరాపురం వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుదర్శన్‌రెడ్డిని స్థానిక సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారని అన్నారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లాఆస్పత్రికి 108 సాయంతో తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-రామాపురం

పోలీసులు సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

మండలంలోని సుద్దమల్ల పంచాయతీ తుపల్లె పరిసర ప్రాంతాల్లోనే వాగులు వంకల్లో బుధవారం అక్రమంగా అదే గ్రామానికి చెందిన వసంత ఆంజనేయులు ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో తన సిబ్బంది వెళ్లి ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి పేర్కొన్నారు. సీజ్ చేసిన ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భార్యాభర్తలపై కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

ఇంటి స్థల విషయంలో దాడికి పాల్పడిన భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు..మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లికి చెందిన రేవూరి రెడ్డప్ప భార్య రేవూరి సరస్వతిలను అదే గ్రామానికి చెందిన ఎర్రయ్యగారి ఆనంద్ అతని భార్య శశికళలు కలసి ఇంటి స్థలం విషయంగా ఘర్షణ పడి సరస్వతిని కర్రలతో బెదిరించినట్లు సరస్వతి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు ఆనంద్, శశికళలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చౌడసముద్ర సమీపంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30,480 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట, కోడిపందెం ఆడితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.